నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
యాదాద్రి భువనగిరి
మంగళవారం 31 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 31, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12

# నేడు కృష్ణపట్టెకు జల నేత కేసీఆర్



హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండలో బహిరంగ సభలు

ప్రజా ఆశీర్వాద సభల్లో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి

సభలకు ఏర్పాట్లు పూర్తి.. భారీగా తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్న జనం

గులాబీమయమైన ఆయా పట్టణాలు

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని కృష్ణపట్టెలో పర్యటించేందుకు బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ నియోజకవర్గాల్లో తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మూడు చోట్ల జరిగే బహిరంగ సభల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. సభలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, రమావత్ రవీంద్రకుమార్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సభలకు తరలి వచ్చేందుకు ఆయా నియోజకవర్గాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ తోరణాలు, ఫ్లెక్సీలు, కటౌట్లతో ఆయా పట్టణాలు గులాబీమయమయ్యాయి. కాగా, నేడు జరుగనున్న సభలతో ఉమ్మడి జిల్లా పరిధిలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ ప్రచారం పూర్తి కానుంది.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)

3లో..



మిర్యాలగూడలో సీఎం కేసీఆర్ సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ భార్గవ్



దేవరకొండలో సీఎం కేసీఆర్ సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, బీఆర్ఎస్ నేత గుత్తా అమిత్‌రెడ్డి తదితరులు

## బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్తగా చెరుకు సుధాకర్



ఆ పార్టీ నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాల బాధ్యతలు

గతంలో పార్టీలో, ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమ నేత

పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా : డాక్టర్ సుధాకర్

తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నేత డాక్టర్ చెరుకు సుధాకర్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో కీలక బాధ్యతలు అప్పజెప్పుతూ ఆ పార్టీ నిర్ణయం తీసుకున్నది. సుధాకర్ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని భావిస్తున్న బీఆర్ఎస్ అధిష్ఠానం.. నల్లగొండ, నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సమన్వయకర్తగా నియమించింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. సుధాకర్ తెలంగాణ ఉద్యమంతోపాటు బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా పని చేశారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా అధినేత కేసీఆర్‌తో కలిసి నడిచారు. ఉద్యమంలో మిలిటెంట్ పోరాటం చేసి పీడీ యాక్ట్ కేసులో జైలు జీవితం గడిపారు. మధ్యలో పలు కారణాలతో బయటకు వెళ్లినా తిరిగి ఇటీవలే మాతృ సంస్థ బీఆర్ఎస్ లోకి వచ్చారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కానున్నట్లు చెరుకు సుధాకర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పని చేయాలని, కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)

## ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను నమ్మొద్దు



వలిగొండలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ రామకృష్ణారెడ్డి

బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డితో కలిసి వలిగొండలో ఇంటింటి ప్రచారం

3లో..

## కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రాన్ని అమ్ముతరు




ఆత్మకూరు(ఎం) సమావేశంలో మాట్లాడుతున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తరు

పార్టీ టికెట్లు అమ్ముకునే రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అమ్ముతాడు

రాజకీయ బ్రోకర్లుగా కోమటిరెడ్డి బ్రదర్స్

2లో..

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రాన్ని అమ్ముతరు.. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, మళ్లీ కాంగ్రెస్ చేతిలోకి అధికారం పోతే రాష్ట్రాన్ని నాశనం చేస్తారని పేర్కొన్నారు. అసెంబ్లీ టికెట్లు అమ్ముకునే రేవంత్‌రెడ్డి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అమ్ముతాడని విమర్శించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజకీయ బ్రోకర్లుగా వ్యవహరిస్తూ రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు.

– ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 30

## సరిహద్దులో నిఘా కట్టుదిట్టం

24గంటల పాటు వాహన తనిఖీలు

చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు

కలెక్టరేట్‌లో కెమెరాల మానిటరింగ్

వివరాలు 6లో...